నమస్తే తెలంగాణ
నిపుణ II
Guide to Excellence
www.ntnews.com,
www.facebook.com/ntnipuna
పోటీ పరీక్షల ప్రత్యేకం
బుధవారం 8 నవంబర్ 2023

గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో సబర్మతి ఆశ్రమాన్ని ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1916

మౌంట్ బాటన్ ప్రణాళికకు మరో పేరు ఏమిటి?
జూన్-3 ప్రణాళిక

బెనారస్‌లోని సెంట్రల్ హిందూ స్కూల్‌ను స్థాపించినవారు?
అనీబీసెంట్

వందేమాతరం ఉద్యమానికి నాయకత్వం వహించినవారు?
అరబిందో ఘోష్

# భారతదేశపు తూర్పు దిశలో బౌద్ధాన్ని ప్రచారం చేసిన రాజులు?

గ్రూప్స్ ప్రత్యేకం

భారతదేశ చరిత్ర



133. సంబోధి అంటే ఏమిటి?
1. బుద్ధుడు భార్యాబిడ్డలను వదిలి వెళ్లడం
2. బుద్ధుడు తపస్సును ప్రారంభించడం
3. బుద్ధుడికి గయవద్దగల అశ్వత్థవృక్షం కింద జ్ఞానోదయం కావడం
4. బుద్ధుడు - యశోధరల వివాహం

134. బుద్ధుని ప్రియ శిష్యుడు?
1. నందిమిత్రుడు 2. ఆనందుడు
3. సుందర్ 4. కవిరాజ్

135. మల్ల రాజ్య రాజధాని?
1. రాజగృహం 2. వత్స
3. కుశీనగరం 4. మిథిల

136. 'వినయపీఠకం'లో వివరించిన అంశం?
1. బుద్ధుని బాల్య జీవిత విశేషాలు
2. బుద్ధుని వివాహ జీవితం
3. బుద్ధుని వైరాగ్య జీవితం
4. బౌద్ధ భిక్షువుడు ఆచరించవలసిన క్రమశిక్షణ

137. తొలి బౌద్ధ సంగీతి ఎక్కడ జరిగింది?
1. మగధ 2. రాజగృహం
3. పావాపురి 4. కుశీనగరం

138. తొలి బౌద్ధ సంగీతికి అధ్యక్షత వహించినవారు?
1. మొగలిపుత్త తిస్స
2. వసుమిత్రుడు
3. సభాకామి 4. మహాకాశ్యపుడు

139. బుద్ధుని మరణానంతరం రెండో బౌద్ధ సంగీతి ఎన్ని ఏళ్ల తర్వాత వైశాలిలో జరిగింది?
1. 100 సంవత్సరాల తర్వాత
2. 150 సంవత్సరాల తర్వాత
3. 200 సంవత్సరాల తర్వాత
4. 99 సంవత్సరాల తర్వాత

140. బౌద్ధ మత అనుచరులు ఏ బౌద్ధ సంగీతి అనంతరం రెండు శాఖలుగా విడిపోయారు?
1. మొదటి బౌద్ధ సంగీతి
2. 2వ బౌద్ధ సంగీతి
3. 3వ బౌద్ధ సంగీతి
4. 4వ బౌద్ధ సంగీతి

141. అశోక చక్రవర్తితో సంబంధమున్న బౌద్ధ సంగీతి?
1. మొదటిది 2. రెండవది
3. మూడోది 4. నాలుగోది

142. నాలుగో బౌద్ధ సంగీతిని ఏర్పాటు చేసిన రాజు?
1.కనిష్కుడు 2. అశోకుడు
3. అజాతశత్రువు 4. బింబిసారుడు

143. ''అభిధమ్మ'' పీఠకం ఎన్నో బౌద్ధ సంగీతి చర్చల ఫలితంగా తయారైంది?
1. 1వ బౌద్ధ సంగీతి
2. 2వ బౌద్ధ సంగీతి
3. 3వ బౌద్ధ సంగీతి 4. 5వ బౌద్ధ సంగీతి

144. వసుమిత్రుడు, అశ్వఘోషుడు పాల్గొన్న బౌద్ధ సంగీతి ఎక్కడ జరిగింది?
1. రాజగృహం 2. కుందలవనం
3. పాటలీపుత్రం 4. వైశాలి

145. బౌద్ధమతం ఎక్కడ జరిగిన ''బౌద్ధ సంగీతి'' అనంతరం ''మహాయానం'', హీనయానం'' అనే రెండు శాఖలుగా చీలింది?
1. రాజగృహం
2. వైశాలి బౌద్ధ సంగీతి
3. పాటలీపుత్రం బౌద్ధ సంగీతి
4. కుందలవనం బౌద్ధ సంగీతి

146. బుద్ధుడు తన మొట్టమొదటి అధికారిక ఉపదేశాన్ని ఎక్కడ ఇచ్చాడు?
1. రాజగృహం 2. అమరావతి
3. సారనాథ్ 4. పావాపురి

147. బుద్ధుని మొదటి పేరు?
1. సిద్ధార్థ 2. వాసిష్టి
3. జామాలి 4. వాసుదేవ

148. భారతదేశంలో బౌద్ధ మతానికి చేసిన సేవను జపాన్‌లో ఏ రాజు చేశాడు?
1. కామరూర
2. సుయికో చక్రవర్తి
3. షాటో రాకుమారుడు
4. ఎవరూ కాదు

149. ''మహాయాన బౌద్ధ సన్యాసులు - అనుచరులు'' ఉపయోగించిన భాష?
1. పాళీ 2. మాగధి
3. అర్ధమాగధి 4. సంస్కృతం

150. బౌద్ధ మతాన్ని స్వీకరించిన గ్రీకురాజు
1. అలెగ్జాండర్ 2. మీనాండర్
3. పెరిప్లస్ ది గ్రేట్ 4. అంటియోకస్

151. బౌద్ధమతంలోని మహాసాంఘికులు అనే శాఖవారు?
1. మార్పును ఆశించిన వారు
2. మార్పును కోరిన వారు
3. ఉపవాస దీక్ష కోరేవారు
4. ఏవీ కావు

152. బుద్ధుడు జన్మించిన స్థలం?
1. ఉరువేల గ్రామం 2. లుంబిని గ్రామం
3. జృంబిక గ్రామం 4. ఏవీ కావు

153. బుద్ధుడి ధర్మపత్ని పేరు?
1. యశోధర 2. గోప
3. బింబ 4. సుజాత

154. పద్మపాణి కుడ్యచిత్రం గల బౌద్ధ గుహాలయం ఉన్నచోటు?
1. అజంతా 2. ఎల్లోరా
3. కార్లే 4. బెడ్సా

155. పాళీభాషలో ఎవరు ''మిళందపన్హా'' అనే రచన చేశారు?
1. బుద్ధదత్త 2. నాగసేన
3. బుద్ధ ఘోష 4. ధమ్మపాల

156. దక్కన్‌లో రెండు గొప్ప బౌద్ధమత కేంద్రాలు?
1. అజంతా - ఎల్లోరా
2. నాసిక్ - కొల్హాపూర్
3. అమరావతి - నాగార్జునకొండ
4. ఏవీ కావు

157. క్రీ.పూ. 4వ శతాబ్దంలో ఏ జైన గురువు ఆధ్వర్యంలో మగధ నుంచి అనేక మంది జైనులు కర్ణాటకలో శ్రావణ బెళగోళకు వలస వెళ్లారు?
1. నాగార్జున 2. సంఘదాస
3. హరిభద్ర 4. భద్రబాహువు

158. భారతదేశంలో జైనం ఏ ప్రాంతాల్లో బాగా ప్రచారమైంది?
1. రాజస్థాన్, గుజరాత్
2. రాజస్థాన్, బెంగాల్
3. గుజరాత్, కేరళ
4. ఆంధ్ర, అస్సాం

159. క్రీ.పూ 3వ శతాబ్దంలో పాటలీపుత్రంలో జరిగిన మొదటి జైన పరిషత్‌లో ఏ జైన గ్రంథాలు రూపొందాయి?
1. పూర్వాస్ 2. 12 అంగాలు
3. 10 ప్రక్రియలు 4. 6 చెద్ద సూత్రాలు

160. మహావీరునికి 'జ్ఞానోదయం' కలిగిన గ్రామం పేరు?
1. కుంద గ్రామం 2. వైశాలి
3. గయ 4. జృంబిక గ్రామం

161. త్రిరత్నాలను ప్రబోధించిన మతం?
1. జైన మతం 2. బౌద్ధ మతం
3. వైష్ణవ మతం 4. శైవ మతం

162. జైన మతతత్వం ప్రకారం ఒక వ్యక్తి జ్ఞానాన్ని పొందడానికి ఎన్ని ఆధ్యాత్మిక పురోగమన దశలను దాటాలి?
1. 7 2. 4 3. 14 4. 12

163. దక్కన్‌లో క్రీ.శ. 8 నుంచి 10వ శతాబ్దం వరకు పరిపాలన చేసిన ఏ రాజవంశం జైనమతం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపింది?
1. రాష్ట్రకూటులు
2. బాదామి చాళుక్యులు
3. కదంబులు 4. పల్లవులు

164. జైన పండితుల్లో ఎవరు గొప్పవారు?
1. భద్రబాహు 2. ధ్రువ
3. స్థూలభద్ర 4. హేమచంద్ర

165. చైనాలో బౌద్ధమతం ఏ సంవత్సరంలో ప్రవేశించింది?
1. క్రీ.పూ.3వ శతాబ్దం
2. క్రీ.పూ.1వ శతాబ్దం
3. క్రీ.పూ.2వ శతాబ్దం
4. క్రీ.పూ.4వ శతాబ్దం

166. చైనాలో బౌద్ధ మత సూత్రాలను ప్రచారం చేయడంలో ఏ ప్రాంతానికి చెందిన బౌద్ధ సన్యాసులు కీలక ప్రాత పోషించారు?
1. కశ్మీర్ 2. టిబెట్
3. కొటాన్ 4. కుచి

167. భారతదేశపు తూర్పు దిశలో బౌద్ధాన్ని ప్రచారం చేసిన రాజులు?
1. గాంగరాజులు 2. పాలరాజులు
3. యాదవులు 4. గజపతులు

168. మధ్య ఆసియాలో క్రీస్తు శకం ఆరంభం కంటే ముందున్న గొప్ప బౌద్ధ క్షేత్రం?
1. యార్కండ్ 2. కొటాన్
3. కాష్ఘర్ 4. తాష్కెంట్

169. చైనాలో 'మాధ్యమిక బౌద్ధం' ప్రచారం చేయడంలో ప్రధాన పాత్ర పోషించిన భారతీయ సంతతికి చెందిన బౌద్ధ పండితుడు?
1. కుమార జీవ 2. పరమార్థ
3. బోధిధర్మ 4. బోధివుచి

170. ఉత్తర భారతదేశంలోని సాంచీ, బార్హుత్ స్థూపాల కంటే పెద్దది, కళాత్మకమైంది దక్షిణా పథంలోని స్థూపం ఏది?
1. అమరావతి 2. భట్టిప్రోలు
3. ఘంటసాల 4. నాగార్జునకొండ

171. క్రీ.పూ. 6వ శతాబ్దారంభంలో ఉత్తర భారత దేశంలో వెలుగులోకి వచ్చిన షోడశ మహాజానపదాల సంఖ్య?
1. 15 2. 16
3. 18 4. 10

172. కాశీ షోడశ మహాజనపదం ఏ రెండు నదుల మధ్య కేంద్రీకృతమై ఉంది?
1. గంగా-యమున 2. సింధు-రావి
3. గంగా-గండక్ 4. వరణ-ఆశి

173. సరయూ నది తీరాన ఏ మహాజనపదం కేంద్రీకృతమై ఉంది?
1. అంగ 2. మగధ
3. వజ్జి 4. కోసల

174. మగధరాజైన అజాతశత్రువుకు బద్ధ శత్రువైన కాశీరాజు పేరు?
1. ప్రవరసేన జిత్తు
2. ప్రసేనజిత్తు
3. ఇంద్రసేన జిత్తు
4. ప్రభాకరసేన జిత్తు

175. బౌద్ధుడైన అమరసింహుని ప్రసిద్ధ రచన?
1. అమరకోశం 2. వాసవదత్త
3. మేఘదూతం 4. ఏదీ కాదు

176. షోడశ మహాజన పదాల కాలంలో గ్రామ అధికారి?
1. పురోహిత 2. సర్వరథకులు
3. వ్యవహారికులు 4. భోజకుడు

177. 'గాంధార' రాజధాని, దాని రాజు ఎవరు?
1. తక్షశిల - పుష్కరశరి
2. తక్షశిల - జీవమిత్రుడు
3. తక్షశిల - అజీవముకుడు
4. తక్షశిల - పుష్కరసోము

178. క్రీ.పూ. 6వ శతాబ్దంలో ఉత్తరాపథంలో వర్థిల్లిన గణ రాజ్యాధినేతను ఏ పేరుతో సంబోధించేవారు?
1. సార్వభౌమ 2. రాజకుమార
3. చక్రవర్తి 4. రాజా

179. క్రీ.పూ. 6వ శతాబ్దంలో స్థానిక పరిపాలనలో కీలక పాత్ర పోషించిన 'భాగదుఘ', 'గ్రామభోజక' అనే ఉద్యోగుల ముఖ్యవిధి?
1. పన్నుల వసూలు
2. శిక్షలు అమలు జరపడం
3. విదేశీ వ్యవహారాలు
4. అకౌంట్లు పరిశీలించడం

180. క్రీ.పూ. 6వ శతాబ్దానికి చెందిన ఓడరేవులు?
1. శ్రావస్తి-వత్స
2. భరుకచ్ఛం - సొపార
3. భరుకచ్ఛం -మిథిల
4. భరుకచ్ఛం - అవంతి

181. కింది ఏ నదుల్లో ఒకదానితో 'మగధ'తో సంబంధం లేదు?
1. గంగా 2. సోన్
3. గండక్ 4. రావి

182. ప్రజ్యోత వంశాన్ని స్థాపించినవాడు?
1. జీవకుడు 2. ప్రవరసేనుడు
3. అమృతవీరుడు 4. పులికుడు

183. బింబిసారుని ఆస్థాన వైద్యుడు?
1. జీవపుత్రుడు 2. జీవకుడు
3. జీవదాత్రుడు 4. మధనుడు

184. బింబిసారుని రాజధాని పేరు?
1. గిరివ్రజం 2. పావాపురి
3. కోమల 4. మత్స

185. ఏ వంశాల్లో ఒకదానితో హర్యాంక వంశ స్థాపకుడైన బింబిసారునికి సంబంధం లేదు?
1. లిచ్ఛవి 2. కోసల
3. మత్స 4. బార్హుత్

186. బుద్ధుని దర్శనం కోసం అజాతశత్రువు రాక ఏ స్థూపంలో చిత్రించారు?
1. సారనాథ్ 2. అమరావతి
3. మధుర 4. బార్హుత్

187. పాటలీపుత్ర నగరాన్ని నిర్మించిన హర్యాంకరాజు?
1. బింబిసారుడు 2. అజాతశత్రువు
3. మధుర 4. బార్హుత్

188. కాలాశోకుడు ఎవరి కుమారుడు?
1. బింబిసారుని 2. అశోకుని
3. ముద్రకుని 4. శిశునాగుని

189. ప్రథమ భారత సామ్రాజ్యాన్ని నిర్మించినవారు?
1. హర్యాంకులు 2. శిశునాగులు
3. నందులు 4. శుంగులు

190. భారతదేశంపై మొదట దండెత్తి వచ్చినవారు?
1. పారశీకులు 2. శకులు
3. కుషాణులు 4. అరబ్బులు

191. పారశీకుల రాజధాని నగరం?
1. పెక్సపోలీస్ 2. గాంధార
3. అలెగ్జాండ్రియా 4. హీరబ్

192. అలెగ్జాండర్ ఓడించిన పారశీక చక్రవర్తి ఎవరు?
1. 2వ డేరియస్ 2. 4వ డేరియస్
3. 3వ డేరియస్ 4. క్సెర్ క్సెస్

193. అలెగ్జాండర్ దండయాత్ర వల్ల కలిగిన ముఖ్య ఫలితం?
1. గ్రీకు-భారతదేశాల మధ్య రాకపోకలు ఏర్పడ్డాయి
2. గ్రీకు-భారతదేశాల మధ్య వ్యాపారం క్షీణించింది
3. భారతదేశంలో గ్రీకు భాష అభివృద్ధి చెందింది
4. వాయవ్య భారతదేశంలోని చిన్న చిన్న రాజ్యాలు విలీనమై, రాజకీయ ఐక్యత ఏర్పడింది

194. ఏ సంవత్సరంలో అలెగ్జాండర్ పారశీక చక్రవర్తి మూడో డేరియస్ రాజధాని అయిన 'పెర్సీపోలీస్'ను దగ్ధం చేశాడు?
1. క్రీ.శ. 324 2. క్రీ.పూ. 325
3. క్రీ.శ. 300 4. క్రీ.పూ. 330

195. జీలం నది వద్ద జరిగిన యుద్ధంలో ఎవరు ప్రధాన శత్రువులు?
1. అలెగ్జాండర్ - అంభి
2. అలెగ్జాండర్ - పోరస్
3. అలెగ్జాండర్ - సంజయ
4. అలెగ్జాండర్ - డేరియస్ -3

196. వీరిలో ఒకరు బుద్ధుని శిష్యుడు కాదు?
1. అమిత్రపురి 2. సారిపుత్ర
3. ఆనందుడు 4. మొగ్గలన్న

197. ప్రసిద్ధ బౌద్ధ రచన ''అభిదమ్మ పీఠకం'లో ఏ వివరాలు ఉన్నాయి?
1. బుద్ధుని బాల్య జీవితం
2. బుద్ధుని వివాహ జీవితం
3. బుద్ధుని బోధనలు, తత్వం
4. బుద్ధుని శిష్యుల బోధనలు

## సమాధానాలు

| | | | |
|---|---|---|---|
| 133-3 | 134-2 | 135-3 | 136-4 |
| 137-2 | 138-4 | 139-1 | 140-2 |
| 141-3 | 142-1 | 143-3 | 144-2 |
| 145-4 | 146-3 | 147-1 | 148-3 |
| 149-4 | 150-2 | 151-1 | 152-2 |
| 153-1 | 154-1 | 155-2 | 156-3 |
| 157-4 | 158-1 | 159-2 | 160-4 |
| 161-1 | 162-3 | 163-1 | 164-4 |
| 165-2 | 166-4 | 167-2 | 168-2 |
| 169-1 | 170-1 | 171-2 | 172-4 |
| 173-4 | 174-2 | 175-1 | 176-4 |
| 177-1 | 178-4 | 179-1 | 180-2 |
| 181-4 | 182-4 | 183-2 | 184-1 |
| 185-3 | 186-4 | 187-2 | 188-4 |
| 189-3 | 190-1 | 191-1 | 192-3 |
| 193-4 | 194-4 | 195-2 | 196-1 |
| 197-3 | | | |

తెలుగు అకాడమీ సౌజన్యంతో